క్లుప్తంగా

కమనీయం కాశీ విశ్వేశ్వరస్వామి శాంతి కల్యాణం



బోలాయపాలెం(కర్లపాలెం): అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి శాంతి కల్యాణం మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గణపతి పూజ మహాన్యాసం పంచగవ్య ప్రాసన, పుణ్యాహవచనం, ఏకరుద్ర వారాభిషేకం, బ్రహ్మశ్రీ పాలపర్తి ప్రేమచంద్ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కమలానందభారతీస్వామి భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

ప్రమాద నివారణ చర్యలపై అవగాహన

రేపల్లె రూరల్: ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రామకృష్ణ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కుర్రా అపర్ణ అన్నారు. ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో తీసుకోవాల్సిన ప్రథమ చికిత్సా విధానంపై తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కుర్రా మహేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో టీడీపీ నేత చేరిక

రేపల్లె: నిజాంపట్నం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కొప్పనాతి రవి వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో మంగళవారం రవికి కండువా కప్పి, పార్టీలోకి ఎంపీ మోపిదేవి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

సదరం సర్టిఫికెట్లు అందజేత



అద్దేపల్లి(భట్టిప్రోలు): ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను గుర్తించి, అర్హులైన వారికి సదరం సర్టిఫికెట్లు మంగళవారం అందజేశారు. ఎంఈవో పి.లాజర్ ఆధ్వర్యంలో 15 మంది చిన్నారులకు మెడికల్ బోర్డ్ అనుమతితో వచ్చిన సర్టిఫికెట్లను ఇచ్చారు. వీటిని జాగ్రత్త చేసుకుని తగు రీతిలో ఉపయోగించుకోవాలని కోరారు. ఐఈడీ టీచర్లు మేరీ ఇవాంజలిన్, రత్నాకర్, సీఆర్పీలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



కర్లపాలెం: తుమ్మలపల్లి పంట కాలువలో గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. కర్లపాలెం ఎస్‌ఐ ఎం.శివయ్య వివరాల మేరకు.. సుమారు 55 ఏళ్ల వయస్సు గల ఓ మహిళ మృతదేహం తుమ్మలపల్లి గ్రామంలోని పంట కాలువలో నీటి ప్రవాహానికి కొట్టుకు వచ్చిందన్నారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు మృతదేహాన్ని కాలువ నుంచి బయటకు తీశామన్నారు. మృతదేహానికి పోస్టు మార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించామని తెలిపారు. మృతురాలి ఆచూకీ తెలిసిన వారు 9440900870 నంబరుకు సమాచారం అందించాలని ఎస్‌ఐ కోరారు.

నేడు శ్రీకృష్ణ మందిరం ప్రారంభం

భట్టిప్రోలు: స్థానిక తహసీల్దారు కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణ మందిరాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు కమిటీ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పాల్గొంటారని పేర్కొన్నారు.

గురుభ్యోనమః

- ఘనంగా గురు పూజోత్సవాలు
- చదువు చెప్పిన మాస్టార్లను సన్మానించిన విద్యార్థులు

రేపల్లె: ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పలువురికి ఆదర్శనీయుడని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకరరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాలలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆప్తమిత్ర ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొని తన వంతు సేవలను అందిస్తున్న ఉపాధ్యాయని రాగం మాధవిని సత్కరించారు. అదేవిధంగా ప్రిన్సిపల్ సుధాకరరావును ఇసుకపల్లి స్టేట్ బ్యాంక్ ప్రతినిధులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతి, జవహార, శివప్రసాద్, కోటిలింగేశ్వరరావు, అనురాధ, భార్గవి, సురేష్, నాగమ్మ, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురువులకు వందనం

కొల్లూరు: కొల్లూరు బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గురుపూజోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. తోకలవారిపాలెంలో సర్పంచి కృష్ణ మోహన్ స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. కొల్లూరు శ్రీసాయి వాసవీ విద్యా సంస్థలలో గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు గుమ్మడి రామ్మోహనరావును సత్కరించారు.



నగరం: ఎస్వీఆర్ఎంలో అధ్యాపకులను సన్మానిస్తున్న విద్యార్థులు

ఘనంగా గురు పూజోత్సవం

నగరం: సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైన స్థానం ఉపాధ్యాయులదేనని ఎస్వీఆర్ఎం కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్యచౌదరి చెప్పారు. స్థానిక కళాశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బుచ్చియ్యచౌదరి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయలదేనని కొనియాడారు. అనంతరం నలుగురు విశాంత్ర అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోన రఘుపతికి సన్మానం

కర్లపాలెం: విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులు దైవ సమానులని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. శ్రీ భార్గవి హైస్కూల్‌లో మంగళవారం జరిగిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని, ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల చైర్మన్ పేరాల వెంకట సురేష్ దంపతులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కోన రఘుపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మందపాటి పరమానందకుమార్, అట్ల నాగేశ్వర రెడ్డి, యల్లావుల ఏడుకొండలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కోన రఘుపతిని సన్మానించిన ఉపాధ్యాయులు

గురువుకు సత్కారం

అద్దేపల్లి(భట్టిప్రోలు): భట్టిప్రోలు టీఎంరావు హైస్కూల్‌లో తమకు విద్యా బుద్ధులు నేర్పిన కొణతం నాంచారయ్యను 1976–77 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు మంగళవారం సన్మానించారు. 47 ఏళ్ల క్రితం తమకు విద్యా బుద్ధులు నేర్పి, అక్షర జ్ఞానం అందించిన గురువును సత్కరించి వారి ఆశీస్సులు అందుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. అలాగే హైదరాబాదులో ఉన్న తెలుగు పండిట్ ముద్దా లీలామోహన్‌రావు దంపతులను తమ బ్యాచ్‌కు విద్యార్థులు ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. వైవీ రమణ, బీవీ గోపీనాథ్, కోన రవి, ఆంజనేయులు, కన్యకుమారి, పసుపులేటి శివరామప్రసాద్, కె.లక్ష్మి కాంతారావు, సీహెచ్ పూర్ణ, తూనుగుంట్ల ఉమ సుబ్రమణ్యం, టి.కోటయ్య, జి. దేవదాసు, మాజేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



నాంచారయ్య మాస్టార్‌ను సన్మానించిన పూర్వ విద్యార్థులు



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘ నేతలు



భట్టిప్రోలులో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మదర్ థెరిస్సా చిత్రపటాలకు నివాళి



రేపల్లె: ఉపాధ్యాయిని మాధవిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ సుధాకరరావు

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బాపట్ల అర్బన్: విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా గురువులు పనిచేస్తారని, వారి సూచనలు పాటించిన వారు విజయాలు సాధిస్తారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పది మంది విశ్రాంత ఉపాధ్యాయులను ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రిటైర్డ్ అయినా.. తమ సేవలను గుర్తించి ఉత్తమ పురస్కారాలతో సన్మానించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని సన్మాన గ్రహీతలు కొనియాడారు. పోలాసం ఆంజనేయులు, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, డి. విజయలక్ష్మి, చలమయ్య, ఆదాం షఫీయుల్లా, చెరుకూరి సుబ్బారావు, గొర్ల ఏడుకొండలు, ఆవుల వెంకటేశ్వర్లు, భాస్కరరావు, వై.శ్రీనివాసరావు, ఆవుల మహేష్, రోటరీ క్లబ్ విశ్రాంతి అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరావు తదితరులను బీసీ సంఘం నేతలు మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమంతరావు, బాపట్ల నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షుడు ఆవుల మహేష్, జిల్లా గౌరవాధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా కార్యదర్శి మారం రవికుమార్, న్యాయ సలహాదారుడు నటరాజన్, పట్టణ యువజన అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపీనాథ్, యుజన నేత తెల్ల మేకల యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



కొల్లూరు: విశ్రాంత ఉపాధ్యాయుడు రామ్మోహనరావుకు సన్మానం

సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శ ప్రాయులు

భట్టిప్రోలు: భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆదర్శ మూర్తి మదర్ థెరిస్సా పలువురికి ఆదర్శప్రాయులని భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవం నిర్వహించారు. రాధాకృష్ణన్, మథర్ థెరిస్సా చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ టి. ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీడీవో జి. చంద్రశేఖరరావు, ఈవోపీఆర్డీ బి. ఊహారాణి, జేఏసీ కన్వీనర్ గోవర్ధనగిరి చిన్నబుజ్జి, తహసీల్దార్ డి. వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ రావూరి సౌమ్య, ఎంపీటీసీ సభ్యులు డొక్కు నాగ కుమారి, సూపరింటెండెంట్ సీహెచ్ జలజ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండా

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీ మోపిదేవి

రేపల్లెరూరల్: ప్రజా సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంగళవారం సాయంత్రం ఆయన పరిశీలించి, మాట్లాడారు. తీరప్రాంతమైన రేపల్లెలో సాంకేతిక విద్య అందుబాటులోకి రావాలని 2009లో పాలిటెక్నిక్ కళాశాలను తీసుకువచ్చామన్నారు. అప్పట్లోనే కళాశాల భవన నిర్మాణానికి నాబార్డ్ నుంచి రూ.5కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. తర్వాత వచ్చిన పాలకులు పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణం అంశాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. కళాశాల శాశ్వత భవనాలతో పాటు ప్రాక్టికల్స్‌కు అనువైన వసతులు కల్పిస్తూ రూ.8కోట్ల వ్యయంతో ప్రారంభించిన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నాని ఎంపీ తెలిపారు. త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. రూ.కోటి వ్యయంతో మినీ ఇండోర్ స్టేడియానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. తీరప్రాంత ప్రజల చిరకాలవాంఛ అంబేడ్కర్ భవన నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ఎంపీ నిధులు రూ.1.25కోట్లతో భవన నిర్మాణ పనులు వేగంగా చేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో నిరాధారణకు గురైన అభివృద్ధిని తాము చిత్తశుద్ధితో పూర్తిచేస్తున్నామని ఎంపీ మోపిదేవి వివరించారు. ఈ సందర్భంగా ఆయా భవన నిర్మాణ సముదాయాలను పరిశీలించి, అధికారులతో చర్చించారు. కూలీల సంఖ్యను పెంచి, త్వరితగతిన పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, మున్సిపల్ కమిషనర్ విజయసారథి, కౌన్సిలర్‌లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



పాలిటెక్నిక్ భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు

ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట

భట్టిప్రోలు: జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట పండుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. భట్టిప్రోలు–1 సచివాలయం పరిధిలో రెండవ రోజు మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున గడప గడపకు వెళ్లి.. వివిధ సంక్షేమ పథకాల వల్ల చేకూరిన లబ్ధిని వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులందరూ పథకాలన్నీ పారదర్శకంగా అందాయని మంత్రికి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల హామీలన్నీ నెరవేర్చి, ప్రజల ముందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వస్తోందన్నారు. రానున్న కాలంలో మరిన్ని పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని... మాటకు కట్టుబడి పని చేశామని మంత్రి నాగార్జున అన్నారు. జగనన్నకు అండగా నిలబడి.. ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా రవి కిరణ్మయి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, పీఏసీఎస్ చైర్ పర్సన్ గోవర్ధనగిరి చినబుజ్జి, ఉప సర్పంచ్ బూర్లె రామ ప్రసాద్, ఎంపీటీసీ గద్దె సుశీల, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ సలీమ్, పార్టీ యువజన విభాగం కార్యదర్శి పీజీ అరుణ్‌శాస్త్రి, పట్టణ అధ్యక్షుడు కుందేటి రమేష్, పంచాయతీ వార్డు సభ్యులు పెరికల శ్యామ్, కుక్కల వెంకట్రామయ్య, అబ్దుల్ కరీమ్, కుక్కల భూషణరావు, కట్టా నాగరాజు, పార్టీ నాయకులు గద్దె కిషోర్, జాలాది దయమ్మ, దారా చెన్నయ్య, సముద్రాల ప్రభు కిరణ్, పెరికల రాజశేఖర్, లింగం శ్రీను, నీలా వెంకటేశ్వరరావు, గాలి సుబ్బారావు, కనపర్తి నాగేశ్వరరావు, పీఎస్ఆర్ ప్రసాద్, రహమాన్, గాడల్లి దాసు పాల్గొన్నారు.



సంక్షేమ కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి నాగార్జున

సంక్షేమ పథకాలతో అందరిలో ఆనందం

- ఎమ్మెల్యే కోన రఘుపతి
- కర్లపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

కర్లపాలెం: ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అందరిలో ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. కర్లపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ అర్హులైన అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళల అభ్యున్నతికి వైఎస్సార్ భరోసా, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాలు తమ ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలకు భవనాలు, హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు నిర్మించటంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా లలితకుమారి, పార్టీ మండల అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అమీర్‌బేగ్, ఎంపీటీసీలు ఆసిఫ్ అలీ, కంకిపాటి హైమావతి, వైఎస్సార్ సీపీ నాయకులు యల్లావుల ఏడుకొండలు, మందపాటి పరమానంద కుమార్, ఆట్ల నాగేశ్వరరెడ్డి, పఠాన్ అహ్మద్ బాష, కంకిపాటి నరేంద్రవర్మ, షంషీర్, బెనర్జి, యారం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

డ్వాక్రా మహిళలను ఆదుకోవాలి

రేపల్లె: రుణాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి డ్వాక్రా మహిళలను మోసగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మణిలాల్ కోరారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సీపీఎం, ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం డ్వాక్రా మహిళలు ఎస్‌ఐ అబ్దుల్ రజాక్‌కు ఫిర్యాదు చేశారు. తీసుకోని రుణాలకు తిరిగి సొమ్ము చెల్లించాలంటూ బ్యాంకుల నుంచి నోటీసులు మహిళలకు అందాయన్నారు. రుణాలు ఇప్పిస్తామంటూ వారి నుంచి ఆర్పీలు, కొంత మంది ఆధార్ తదితర పత్రాలు పొంది బ్యాంకర్ల నుంచి కోట్ల రూపాయల సొమ్మును తీసుకున్నారని పేర్కొన్నారు. బ్యాంకుల నుంచి నోటీసులు అందటంతో విషయం తెలుసుకున్న మహిళలు ఆందోళనకు గురయ్యారని చెప్పారు. అక్రమంగా రుణాలు పొందిన వారిపై కేసులు నమోదు చేసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్పీలు, ఇతర అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆశీర్వాదం, ఐద్వా కార్యదర్శి షేక్ ఆశ, గౌరవాధ్యక్షురాలు నాగమణి, నాయకులు షబానా సుల్తానా, గౌసే, నాంచారమ్మ, భూలక్ష్మి పాల్గొన్నారు.



పట్టణ ఎస్‌ఐ అబ్దుల్‌రజాక్‌కు సమస్యను వివరిస్తున్న సీఐటీయూ, ఐద్వా, డ్వాక్రా మహిళలు

మౌలిక వసతుల కల్పనకు 'గ్రామ దర్శిని' దోహదం

కొల్లూరు : గ్రామ స్థాయిలో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి, మౌలిక వసతులను మెరుగు పర్చడానికి గ్రామదర్శిని కార్యక్రమం దోహదపడుతుందని డీఆర్‌డీఏ పీడీ, వేమూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి అర్జునరావు అన్నారు. మంగళవారం బొద్దులూరుపాడులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన గ్రామ దర్శిని కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖల వారీగా గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి విచారణ చేశారు. పీడీ దృష్టికి స్థానికులు పలు సమస్యలను తీసుకు వచ్చారు. కొల్లూరు నుంచి గ్రామానికి చేరుకునే ఏకైక ప్రధాన మార్గం అధ్వానంగా ఉందని, రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. దీంతో స్పందించిన అర్జునరావు రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున చొరవతో రహదారి నిర్మాణానికి రూ. 80 లక్షలు నిధులు మంజూరయ్యాయని త్వరలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. డ్రెయినేజ్, విద్యుత్తు స్తంభాల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సర్పంచి మురళి, ఈఓపీఆర్‌డీ రవి, ఆర్‌ఐ త్రివేణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న పీడీ అర్జునరావు

పీహెచ్‌సీ యూడీసీపై విచారణ

కొల్లూరు : విధి నిర్వహణలో అలసత్వంగా వ్యవహరిస్తుండటంపై అందిన ఫిర్యాదు ఆధారంగా కొల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యూడీసీపై వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. మంగళవారం పీహెచ్‌సీలో డీఎంఅండ్ హెచ్‌ఓ విజయమ్మ, విచారణాధికారిణి డీపీఎంఓ పీఎస్ఎస్. రోహిణి రత్నకుమారీ సంయుక్తంగా సీనియర్ అసిస్టెంట్, యూడీసీ నూతక్కి శ్రీకాంత్‌ను విచారించారు. సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తల నుంచి రాతపూర్వక అభిప్రాయాలను స్వీకరించారు. రోహిణిరత్న కుమారి మాట్లాడుతూ, తమకు అందిన ఫిర్యాదుపై పూర్తి స్థాయి విచారణ చేపట్టామన్నారు. సిబ్బంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ఆరోపణలు వాస్తవమైతే పక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆరుతడి పంటలు సాగు చేయాలి

కర్లపాలెం: సాగునీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగు చేపట్టాలని ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాగునీటి లభ్యతపై ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కె.డబ్ల్యూడీ పరీవాహక ప్రాంతంలో చివరి భూములకు సాగునీరు సక్రమంగా అందని కారణంగా ఆ ప్రాంతంలోని రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఇప్పటికే నాటిన వరి పొలాలకు వారబందీ పద్ధతిలో సాగునీరందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఏవో సుమంత్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 7,680ఎకరాలలో వరి సాగు చేశారని చెప్పారు. మిగిలిన రైతులు తమ పొలాల్లో మినుము, పెసర లేదా చిరుధాన్యాలు సాగు చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు-1లో గడప గడపకు మన ప్రభుత్వం

భట్టిప్రోలు : భట్టిప్రోలు-1 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం ఉదయం 7 గంటలకు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ఇంటింటికి తిరిగి సంక్షేమ లబ్ధిని వివరిస్తారని తెలిపారు.